జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 27 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

# సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం

**డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు**

**ఏర్పాట్లు పూర్తి చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ**

*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:*

తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో ఇక్కడ నిర్వహిస్తున్నారు. పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది. మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకు కున్నారు. డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు

మిగతా 2 లో...



# శాంతిభద్రతలలో.. సిబ్బంది ప్రత్యేక కృషి

**ప్రతి ఒక్కరిని గౌరవించడం పోలీస్ బాధ్యత**

**జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలీసు విధులు**

**జిల్లాలో నేరాల తీరుపై వార్షిక నివేదికను వెల్లడించిన**

**జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**

*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:*

జగిత్యాల జిల్లాలో గతంకంటే కేసుల సంఖ్య పెరిగినప్పటికీ శాంతిభద్రత విషయంలో భాగానే ఉందని .. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.. సమర్థవంతమైన చురుకైన నాయకత్వంతో జగిత్యాల జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ పని చేస్తుందని ఎస్పీ వెల్లడించారు. గురువారం జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆయన జిల్లా వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో 2023లో 4 వేల 999 కేసులు నమోదైతే.. ఈ ఏడాది 5 వేల 9వందల 19 కేసులు నమోదయ్యాయని అన్నారు... అత్యధికంగా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో 791 కేసులు నమోదవుతే.. అతి తక్కువగా బీర్ పూర్ స్టేషన్ లో 120 కేసులు నమోదైనట్లు వెల్లడించారు.. హత్య కేసులు 28, హత్యాచారా కేసులు గతం కంటే తగ్గాయని ... . రోడ్డు ప్రమాదాలు గతేడాదికంటే తగ్గాయని పేర్కొన్నారు. నేరాల నియంత్రణకు సిబ్బంది ఎంతో కృషిచేస్తున్నారని దానికి ప్రజలు ఎంతగానో సహాయ సహకారాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. జగిత్యాల, మెటపల్లి డివిజనల్ ఆఫీసర్లు రఘుచందర్, రాములు, సీసీఎస్ సిఐ అరిఫ్ అలీ ఖాన్, డీసీఆర్బీ సీఐ శ్రీనివాస్ తదితరులతో కలిసి జిల్లాలో వివిధ నేరాలకు సంబంధించి

మిగతా 2 లో...

# కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానికి ధన్యవాదాలు

**ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 26 ప్రజాజ్యోతి:*

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం తరుపున పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి ని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మన రాష్ట్రం తరుపున కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు గురించి దేశ ప్రజల కష్టాల విషంలో ఇబ్బందిలలో చర్చించే అవకాశంలో ఆహ్వానించినందుకు జగిత్యాల జిల్లా పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు..

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్




*కరీంనగర్ క్రైం, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి,*

ప్రయాణికుడు తన బ్యాగును ఆటోలోనే మరిచి పోగా ఆ బ్యాగును పోలీసుల సమక్షంలో సదరు ప్రయాణికునికి అందజేసి కరీంనగర్ కు చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ సుల్తాన్ నిజాయితీని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే జగిత్యాలకు చెందిన ఇజారుళ్ళక్ అనే వ్యక్తి గురువారం కరీంనగర్ బస్టాండ్ కు ఆటోలో వచ్చాడు, ఆటో దిగిన కొద్దిసేపటికి విలువైన సర్టిఫికెట్లు వస్తువులు కలిగిన తన బ్యాగును మరిచిపోయినట్లు గుర్తించాడు, అప్పటికే ఆటో డ్రైవర్ మహమ్మద్ సుల్తాన్

మిగతా 2 లో...

# నేటి నుంచి సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలు

**27 నుంచి 29 వరకు జరగనున్న పోటీలు**

**33 జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్ లు, మేనేజర్ లు, రెఫరీలు రాక**

**ఏర్పాట్లు పరిశీలించిన డీవైఎస్ ఓ, ఒలంపిక్, జూడో సంఘాల బాధ్యులు**



2 లో...

# నేటి నుంచి సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా క్రీడా శాఖ, ఒలంపిక్ సంఘం సంయుక్త నిర్వాహణలో కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నేటి నుంచి మూడూ రోజుల పాటు సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి జూడో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు కరీంనగర్ ఆతిథ్యం ఇవ్వనుండగా 33 జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్, మేనేజర్, రెఫరీలు రానున్నారు. సుమారుగా 594 మంది క్రీడాకారులు హాజరుకానుండగా 132 మంది కోచ్, మేనేజర్ లు, 20 మంది రెఫరీలు రానున్నారు. మొత్తంగా రాష్ట్ర పోటీలకు సుమారు 800 మంది అథ్లెట్స్ హాజరుకానున్నారు. ఏర్పాట్లు పరిశీలించిన డీవైఎస్ ఓ, ఒలంపిక్, జూడో సంఘాల భాద్యులు సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, మానేరు విద్యాసంస్థల అధినేత, రాష్ట్ర జూడో సంఘం ఉపాధ్యాక్షులు కడారి అనంతరెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యాక్షులు తుమ్మల రమేశ్ రెడ్డిలు పరిశీలించారు. జూడో మ్యాచ్ లు జరిగే మ్యాట్ ఏరీనా నుంచి మొదలు కొని క్రీడాకారుల వసతి, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలను అందరి సహకారంతో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను అన్ని పూర్తి చేసినట్లు, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా క్రీడాపాఠశాలలో ఏర్పాట్లు చేశామన్నారు. మ్యాచ్ లకు సంబంధించిన రెండు కోర్టులను సిద్ధం చేసినట్లు తెలిపారు. బాలబాలికలకు వేరు వేరు గా వసతిని ఏర్పాటు చేశామన్నారు. నేడు ఉదయం 11 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ప్రారంబవేడుకలు, 29న మధ్యాహ్నం క్రీడా పాఠశాలలో ముగింపు వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంబ, ముగింపు వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రనిధులు, ఉన్నత అధికారులు, హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ ఒలంపిక్ సంఘం సభ్యులు సిలివేరి మహేందర్, క్రీడాపాఠశాలకోచ్ లు, పవన్, సాయిరాం యాదవ్, శ్యామ్, సన్నీబాబు, విక్రమ్ పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

(మొదటి పేజీ తరువాయి...)

ఆటోలో మర్చిపోయిన బ్యాగును చూసి సమీపంలో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్ కు విషయం తెలిపాడు, బ్యాగులో ఉన్న చిరునామ ప్రకారం బాధితుడిని గుర్తించిన ఎస్సై పోగొట్టుకున్న బ్యాగును అందజేశారు, ఈ సందర్భంగా మర్చిపోయిన బ్యాగ్ను తిరిగి అందజేసిన ఆటో డ్రైవర్ మహమ్మద్ సుల్తాన్ను ఎస్ఐ సురేందర్ తో పాటు అందరూ అభినందించారు.

## శాంతిభద్రతలలో సిబ్బంది ప్రత్యేక కృషి



(మొదటి పేజీ తరువాయి...)

క్రైమ్ రేట్ ను విడుదల చేశారు ప్రజల్లో పోలీస్ అంటే స్నేహపూర్వకమైన వాతావరణను కల్పిస్తూ తమ ఇంటి ఎదుట పోలీస్ డిపార్ట్మెంట్ ఉందన్న భరోసా కల్పిస్తూ పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదు దారుణ మర్యాదగా వారి వద్ద నుండి ఫిర్యాదు స్వీకరించి వెంటనే అట్టి సమస్య పరిష్కరించడంలో పోలీస్ సిబ్బంది ఎంతగానో కృషి చేస్తున్నారని శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నారు. ఇందులో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మంది కి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. వివక్షతకు తావు లేకుండా పారా క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కప పోటీలో మరో ప్రత్యేకత ఉంది. ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నారు.

## జగిత్యాల మహిళకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు




**జగిత్యాల టౌన్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:**

మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మద్ది ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని హోటల్ లో మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు ప్రజెంటేషన్ భాగంగా జగిత్యాల పట్టణానికి చెందిన సామాజికవేత్త బీరెల్లి స్వప్న కి ఉమెన్ టాప్ 20లో 15 వ స్థానం దక్కింది ఇందుకుగాను మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మద్ది ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రాండ్ ప్రోగ్రాంలో ఇమ్మద్ది శివ కుమార్ చేతిలో మీదుగా మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ బీరెల్లి స్వప్న అవార్డు అందుకున్నారు. బీరెల్లి స్వప్న మాట్లాడుతూ తనకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు అందించినందుకు మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మద్ది ఫౌండేషన్ కు ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్బంగా ఆమెను పలువురు ప్రముఖులు అభినందించారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ, మహిషాసుర దహనం



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజ సందర్భంగా గురువారం స్వామివారి శోభాయాత్ర, మహిషాసుర దహనంను అయ్యప్పా దీక్షపరులు నిర్వహించారు. అంతకుముందు ప్రధాన వ్యాపార కూడలి టవర్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా అయ్యప్ప ఆలయం వరకు పెద్దాపులి వాహనం పై స్వామీవారి విగ్రహ్మాతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర బాలల దినోత్సవం..




**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:**

జగిత్యాల పరిధిలోని తారక రామ నగర్ లోని గురుద్వారాలో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించి గురుద్వారాలో సిక్కు సోదరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గాంధీ, నెహ్రూల జయంతులు వర్ధంతులు నిర్వహించినట్లుగానే డిసెంబర్ 26వ తేదీన వీర బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించి బాలురులలో దేశభక్తి, దైవభక్తి పెంపొదింపచేయాలనీ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాస్ .జిల్లా ప్రధాన కార్యదర్శులు రాగిల్ల సత్యనారాయణ, యాదగిరి బాబు కార్యక్రమ సహా ఇంచార్జ్ కస్తూరి సత్యం జిల్లా అధికార ప్రతినిధులు మర్రిపెల్లి సత్యమ్, భూమి రమణ కుమార్ కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్, మాజీ కౌన్సిలర్ కాయితి శంకర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మహిళా మోర్చా పట్టాద అక్షరాలు దురిశెట్టి మమత, సింగం పద్మ, మామిడాల కవిత బూత్ అధ్యక్షులు ఆనంద్ సింగ్, సిక్కు మతపెద్దలు ప్రేమ్ సింగ్, రాజు సింగ్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా శత జయంతి ఉత్సవాలు



**జగిత్యాల అర్బన్, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:**

కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణ కేంద్రంలోని టవర్ సర్కిల్లో సీనియర్ నాయకులు అనసూయ గురువారం జెండా ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెన్నె సురేష్. నాయకులు వెన్న మహేష్. శ్రీ గాధా దేవదాసు. మాడిశెట్టి కిరణ్. ఎం డి అక్రమ్ ఎండీ చాంద్ ఖాన్ ఓంకార్ ఆసిఫ్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.యు.ఐ పోస్టర్లు ఆవిష్కరించిన: టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు



**మెట్ పల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:**

పట్టణం లోని సుజిత్ రావు నివాసంలో జగిత్యాల జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్వర్యంలో ఎన్.ఎస్.యు.ఐ పోస్టర్లు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆవిష్కరణ చేయడం జరిగినది. సుజిత్ రావు మాట్లాడుతూ విద్యార్థులు తెలంగాణలో ఎన్.ఎస్.యు.ఐ ని బలపర్చాలని విద్యార్థుల సమస్యలకై స్పందించాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాషా, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు అందే మారుతి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్కుల విజయ్ పటేల్, ఎన్.ఎస్.యు.ఐ కోరుట్ల అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, జగిత్యాల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోల్కం శివ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సమీర్, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజు, జాఫర్, మోక్షిత్, మణిదీప్ తదితులు పాల్గొన్నారు.

# ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### ప్రభుత్వంలో వేం నరేందర్ రెడ్డి కీలక పాత్ర

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సిఎం ప్రజా వ్యవహారాలు చూసే వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలోని మార్కెట్ రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురు వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు చేస్తూ ప్రభుత్వాన్ని మరింత ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వేం నరేందర్ రెడ్డికి భగవంతుడు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు దన్నసింగ్, ఎండి తాజ్, ఎండి చాంద్, జీడి రమేష్, పెద్దిగారి తిరుపతి, మూల జైపాల్, మిరాజ్, శేహెన్న, షబానా మహమ్మద్, మాసుం ఖాన్, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, అశ్రఫ్, బషీర్, ఎల్లారెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అలివేలి రాజు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి)**



సిద్దిపేట లో జరిగిన అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 43 రాష్ట్ర మహాసభల్లో కరీంనగర్ జిల్లా శంకర పట్నం కు చెందిన అలివేలి రాజు ను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జానా రెడ్డి 2025 సంవత్సరానికి గాను ఇట్టి మహాసభలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన విద్యార్థి నాయకుడు అలివేలి రాజు కి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా నియమితులు కావడం పట్ల కరీంనగర్ జిల్లా ఏబీవీపీ శ్రేణులు తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన అలివేలి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తగిన కార్యాచరణతో ఉద్యమాలు చేపడతామన్నారు. నాపై నమ్మకంతో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏబీవీపీ బలోపేతానికి శాయ శక్తుల తగిన కృషి చేస్తానని తెలిపారు.

# సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర ఎర్ర జెండాది

### బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి

**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి,**



తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం బోయిని తిరుపతి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలలో అడుగు పెడుతున్న సందర్భంగా మండలంలోని మొగిలిపాలెం పర్లపల్లి కొత్తపెల్లి పోలంపల్లి ఇంద్రనగర్ నుస్తులాపూర్ గ్రామాలలో గ్రామ శాఖ కార్యదర్శుల ఆధ్వర్యంలో పార్టీ జెండాలు ఎగరవేయడం జరిగింది డిసెంబర్ 26 1925 కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించింది నేటికీ 99 సంవత్సరాల పూర్తి చేసుకొని 100 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఘనంగా జెండా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, మండల కార్యదర్శి బోయిని తిరుపతి, సహాయ కార్యదర్శిలు పిట్టల శ్రీనివాసు, సూరం మల్లేశం, మొగిలిపాలెం గ్రామ శాఖ కార్యదర్శి కాంతాల తిరుపతిరెడ్డి, పర్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి గూడెం రమేష్, కొత్తపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పార్నంది రాజకుమార్, ఇంద్రనగర్ గ్రామ శాఖ, కార్యదర్శి గంగిపల్లి శంకర్, నాయకులు కొలిపాక రమేష్, లక్ష్మణ్, క్రాంతి కుమార్, ముత్త యేళ్ళస్వామి, కనకం మొండయ్య, మర్రి కొమరయ్య, సరంగం రాజేశ్వర్ రావు, పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం బస్సు షెల్టర్ నిర్మాణం

### ఉమ్మడి మండలంలో 4 షెల్టర్స్ ఏర్పాటు

### ప్రారంభించిన ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



**జమ్మికుంట, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:**

ఇల్లందకుంట మండల కేంద్రంలో తాత్కాలిక బస్సు షెల్టర్ ను ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ ప్రారంభించారు. ఇల్లందకుంట మండలం ఏర్పడి 8 ఏళ్ళు కావస్తున్న ప్రయాణికులకు బస్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతుంటే జమ్మికుంట మండలంలోని అంకుశపూర్ గ్రామానికి చెందిన భామండ్లపల్లి శివన్న తన తండ్రి జ్ఞాపకర్థం స్వచ్ఛందంగా బస్సు షెల్టర్ నిర్మాణం చేశారు. దీనితో పాటు జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి, మడిపల్లి గ్రామాలలో రెండు బస్ షెల్టర్లు, ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ఒకటి మొత్తం నాలుగు నిర్మాణం చేశారు.. ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు, రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్, ఆరే సంక్షేమ సంఘం నాయకులు వీరన్న, లక్ష్మయ్య, రాజు, వెంకటేశ్వర్లు, రాజు, ప్రభాకర్, సంతాజీ, సుధాకర్, రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పోలీసులపై వ్యక్తి దాడి

### ఎస్సై, కానిస్టేబుల్ కు గాయాలు

### ఇన్నోవా వాహనం అద్దం ధ్వంసం

**చొప్పదండి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

మద్యం మత్తులో ఒక వ్యక్తి పోలీసులపై దాడి చేసి పోలీసు వాహనం అద్దం ధ్వంసం చేసిన సంఘటన చొప్పదండిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మండల శ్రీనివాస్ అనే వ్యక్తి స్థానిక ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న పెళ్లికి హాజరయ్యాడు. మద్యం సేవించి శ్రీనివాస్ గలాటా కు దిగటంతో ఫంక్షన్ కు హాజరు కానున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బందోబస్తు నిమిత్తం అక్కడే ఉన్న కానిస్టేబుల్లు వారించారు. అయినా వినకపోవడంతో అక్కడికి సిబ్బందితో చేరుకున్న ఎస్ఐ అనూష నిందితున్ని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో శ్రీనివాస్ పోలీసులను దూషిస్తూ దాడికి దిగటంతో ఎస్సై అనూషకు, కానిస్టేబుల్ నరసింహకు గాయాలయ్యాయి. అంతటితో ఆగకుండా పోలీస్ వాహనం ఇన్నోవా పై బండరాయితో దాడి చేయగా వెనకాల అద్దం ధ్వంసం అయింది. నిందితుడు శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ అనూష తెలిపారు.



# రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రారంభం

**చొప్పదండి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో రైతు ఉత్పత్తిదారుల సంస్థను చైర్మన్ రూపిరెడ్డి స్కైలాబ్ సత్యనారాయణ రెడ్డి గురువారం ప్రారంభించారు. సభ్యుల సహకారంతో సంస్థను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సామాగ్రి అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. రైతులు, సభ్యులు కొనుగోలు చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, రైతులు కర్ణాకర్, హనుమయ్య, రఘుపతి రెడ్డి, గంగారాణి, సంధ్యారాణి, ఉదార శ్రీనివాస్, బిసవేణి రాజశేఖర్ గౌడ్, మండల రఘు, లక్ష్మయ్య, గంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సతీష్, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అయ్యప్ప 10వ వార్షికోత్సవ శోభాయాత్ర





**చొప్పదండి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి పట్టణంలో గల శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో 10వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రాతఃకాలమున గణపతి పూజ హోమం, గో పూజ అనంతరం ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు, పంబారట్టు ఉత్సవం జరుపుకున్నారు. తదనంతరం పవిత్ర పుణ్యక్షేత్రం కోటిలింగాలలో అయ్యప్పస్వామి కి పంబారట్టు, నది స్నానం ఆచరించి పట్టణంలోని అన్ని దేవాలయాల్లో పట్టణ పురవీధుల గుండా శోభా యాత్ర నిర్వహించారు. అయ్యప్ప స్వాముల పెటతుళ్ళులు, భక్తులు, మహిళల నృత్యాలు, చిన్నారుల ఆటపాటలతో పట్టణమంతా శోభయామానంగా యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ చరణాచార్యులు, గురుస్వామి గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, కత్తి రమేష్, నలుమాచు రామకృష్ణ, బత్తిని ప్రశాంత్, పోతు రాజు, బండారి విరమల్లు, ఐట్ల మల్లేశం, స్వాములు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు రాగంపేట విద్యార్థి



**చొప్పదండి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని ఉడుత రిత్విక సీఎం కప్ రాష్ట్రస్థాయి ఆట్య-పాట్య పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి ఆట్య-పాట్య చాంపియన్ షిప్ రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 27 నుండి 29 వరకు జరుగుతాయని వారు తెలిపారు.ఎంపికైన రిత్వికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాస రావు, చొప్పదండి మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

# "డ్రింకర్ సాయి " సినిమా

## పోస్టర్ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి)**

డ్రింకర్ సాయి చిత్రాన్నినిర్మాతలు అద్భుతంగా తెరకెక్కించారని ఇది ఒక సందేశాత్మక చిత్రం అని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు .గురువారం నగరంలోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో డ్రింకర్ సాయి చిత్రం పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి సందేశాత్మక కథాంశం తో కూడిన చిత్రాన్ని నిర్మించిన బసవరాజు శ్రీనివాస్ గారికి ,లహరిధర్ గారికి ,మరియు చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో శివాని కాలేజ్ సతీష్ గారు ,న్యాయవాది సాయిరాం ,చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్,బ్రాహ్మణ సేవ సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు పామరాజు విజయ్ కుమార్ ,ఎర్రం శెట్టి మునిందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రదీప్‌కుమార్‌కు సన్మానం

ప్రదీప్‌కుమార్‌ను సన్మానిస్తున్న శ్రీవాసవి వృద్ధాశ్రమం నిర్వహకులు

వృద్ధులను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి)**

ఆసియా టుడే ఇండియా వారి ప్రైడ్ ఆఫ్ ద నేషన్ అవార్డు అందుకున్న కరీంనగర్‌లోని శ్రీసాయి లైఫ్‌లైన్ హాస్పిటల్ చైర్మెన్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్‌ను గురువారం కరీంనగర్‌లోని శ్రీవాసవి వృద్ధాశ్రమం అధ్యక్షులు సిహెచ్ కొండయ్య, ఆశ్రమం నిర్వహణ కమిటి బాధ్యులు తొటలక్ష్మన్‌రావు, గంజి స్వరాజ్ బాబు, వెంకటనర్సయ్య, నారాయణ తదితరులు ఘనంగా సత్కారించారు. అనంతరం డాక్టర్ ప్రదీప్‌కుమార్ ఆశ్రమంలోని వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేసారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌లైన్ హస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్, వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

# బాధిత కుటుంబానికి... వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విరాళం అందజేత



**సుల్తానాబాద్ డిసెంబర్ 26(ప్రజాజ్యోతి)**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిరుపేద కుటుంబానికి చెందిన కొయ్యడ భాను చికిత్స నిమిత్తం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. కరీంనగర్ లో పరీక్షలు రాసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. వైద్య ఖర్చులకోసం దాదాపు రూపాయలు 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న విషయం తెలుసుకున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెంటనే స్పందించి అప్పటికప్పుడు రూపాయలు 30,000 జమ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిసి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ ఐల రమేష్ మాట్లాడుతూ కడు పేదరికంలో ఉన్న భానుకు వాకర్ సభ్యులు అండగా నిలిచి ఆర్థిక సాయం చేయడం అభినందనీయం అన్నారు. వాలీబాల్ క్రీడాకారుడైన భాను తండ్రి చిన్నతనం లోనే చనిపోయాడని, అతని ఆర్థిక పరిస్థితి గమనించి దాతలు ముందుకు వచ్చి సాయం చేయాలని భాను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న భాను చికిత్సకు సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసిన సభ్యులను జిల్లా 33 వాకర్స్ అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్లు బుర్ర జగదీశ్వర్ గౌడ్ రవీందర్ రెడ్డి సుధాకర్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరగొని రవీందర్ గౌడ్ కార్యదర్శి మంద శ్రీనివాస్ సభ్యులు కందుకూరి ప్రకాష్ రావు, చొప్పరి సుమన్, కొమురవెల్లి భాస్కర్, దూడం లింగమూర్తి, పెగడ పరశురాం, పల్ల సురేష్, అమీరిశెట్టి తిరుపతి, పళ్ళ శ్రీనివాస్ , వల్లాల రాజు, కొమరవెల్లి శ్రీనివాస్, సిద్ధ తిరుపతి, దర్శనాల రామచందర్, నాగమల్ల ప్రశాంత్, వేణు, శ్రీనివాస్, కందుకూరి కుమార్, కొలిపాక రవీందర్, యూసుఫ్, కొమరవెల్లి ప్రభాకర్, నిట్టూరు శ్రీనివాస్, పురం రమణ, ఇల్లందుల మల్లేశం, వాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు

★ మండల కేంద్రంతో పాటు ఇందుర్తి,ఓగులాపూర్‌లో పెద్ద ఎత్తున వేడుకలు



**చిగురుమామిడి డిసెంబర్ 26: (ప్రజాజ్యోతి)**

పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, మాజీజెడ్పిటిసి,రాష్ట్ర నాయకులు అందే స్వామి తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు ఇందుర్తి,లంబాడిపల్లె,ఓగులాపూర్ తదితర గ్రామాల్లో సిపిఐ పార్టీ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జెండాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సుకోసం సమాజ స్థాపన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్ లో ఆవిభవించిందని,99సంవత్సరాలు పూర్తి చేసుకుని 100సంవత్సరంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉందన్నారు .బ్రిటిష్‌పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు.దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్,సిపిఐ పార్టీలు అన్నారు.సిపిఐ పార్టీ పేదలకు భూమి కోసం,భుక్తి,విముక్తి కోసం అనేక పోరాటాలు చేసి అనేక మంది పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర సిపిఐది అని అన్నారు.స్వాతంత్ర్యం అనంతరం కూడా సిపిఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేసిన పార్టీ అన్నారు.తెలంగాణ స్వరాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు.పార్టీ కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపించేసి కేక్ కట్ చేసి, పాటికి అహర్నిశలు కృషి చేసి వృద్ధాప్యంలో ఉన్న వారిని శాలుల కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకొల రాజయ్య,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి,ఇల్లెందుల నాయకులు గూడెం లక్ష్మి ,అందే చిన్నస్వామి,గడ్డం రాంరెడ్డి,కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి,ఉస్మాన్ పాషా,బోయిని మొండయ్య, ముస్కు మాధవరెడ్డి,బూడిదకుమార్,కయ్యం వీరయ్య,గట్టు మొగిలి,తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎల్ఎండి ద్వారా సాగునీరు విడుదల చేయాలి

## రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం చొరవ చూపాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి

**జమ్మికుంట, డిసెంబర్ 26,ప్రజాజ్యోతి:**

రబీ సీజన్‌కు గాను ఎల్ఎండి ద్వారా సాగునీరు వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రోజున జమ్మికుంట పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ యాసంగి సీజన్ కు గాను వరి రైతులు నాట్ల కోసం ఆత్రుతగా లోయర్ మానేరు డ్యాం ద్వారా నీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారన్నారు..నారుమల్లు ముదిరిపోతున్నాయని తద్వారా దిగుబడి తగ్గే అవకాశాలు కూడా ఉంటాయన్నారు.ఎల్ఎండిలో 23 టీఎంసీలకు పైగా నిల్వ నీరు ఉన్నప్పటికీ సాగునీటికి విడుదల చేయకపోవడం ఎస్సారెస్పీ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం గా కనిపిస్తుందన్నారు. రెండు రోజుల్లో నీరు విడుదల చేయకుంటే కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎగువ ఆయకట్టుకు ఎస్సారెస్పీ ద్వారా నీరు విడుదల చేస్తున్నప్పటికీ దిగువ మానేరు రైతాంగానికి తీవ్ర నిరాశ ఎదురయింది అన్నారు. ఎగువ ప్రాంత రైతులకు నీరు విడుదల చేసి దిగువ ఆయకట్టుకు నీరు విడుదల చేయకపోవడం కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమేనన్నారు. వెంటనే సాగునీరు విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా వివరిస్తున్న ఎస్సారెస్పీ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన పేరుతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తప్పుల తడకగా తయారైందని, అర్హులైన లబ్ధిదారులను గుర్తించకుండా ప్రజా ప్రతినిధుల జోక్యంతో లబ్ధిదారులను గుర్తించారన్నారు. సాంకేతికత లోపంతో ఒక మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారు పేరు మరో మున్సిపాలిటీ పరిధిలో రావడం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించి అర్హులైన పేదలను గుర్తించి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జెమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించి వేస్తుందని, రాజ్యాంగ స్ఫూర్తికి, లౌకిక విలువలకు ఇది పూర్తిగా వ్యతిరేకమన్నారు.ఎన్నికల నిర్వహణకు ప్రతిపాదించిన సవరణలను వెంటనే తిరస్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్రీ బస్సుతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని అదనపు బస్సులు నడపాలన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు 2500 రూపాయలు, రైతు రుణమాఫీ వంటి హామీలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే పార్టీ రాష్ట్ర నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకుంటామన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, ఇల్లందకుంట మండల కార్యదర్శి చెలుపూరి రాములు, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సన్మానించిన జర్నలిస్టులు

**కోనరావుపేట డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దప్పుల కరుణాకర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ మార్కెట్ పాలకవర్గాన్ని జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ డైరెక్టర్ లు బాశెట్టి నాగరాజు, అజీమ్



పాషా, వళ్యా నాయక్,నాయిని ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం లను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్‌నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ రాజు నాయక్ జర్నలిస్టులు మల్యాల ప్రసాద్,దప్పుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్.. ఆది శ్రీనివాస్

**కోనరావు పేట డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట,నిమ్మపల్లి గ్రామాల్లో గురువారం జరిగిన పలు వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బావుసాయిపేట గ్రామంలో నాయకులతో కలిసి తేనేటి విందును స్వీకరించి, పలు విషయాలపై చర్చించారు. నిమ్మపల్లి జై సేవాలాల్ ఊరు తండా గ్రామంలోని ఇస్లావత్ బిఖ్యా నాయక్ కళావతిల కూతురు వివాహానికి హాజరై ప్రభుత్వ విప్ నూతన వధూవరులకు వస్త్రాలు కానుకగా అందించి వారిని ఆశీర్వదించారు. ఆయన వెంట నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, అజీమ్ పాషా బాసెట్టి నాగరాజు వాళ్య నాయక్,నాగభూషణం నాయకులు కచ్చకాయల బాల్ రెడ్డి,దొబ్బల రమేష్, మానుకసత్యం



పెంతల శ్రీనివాస్, బానోతు నరేష్‌నాయక్, ఇస్లావత్ రాజు నాయక్, బందెల సదానందం, అవధూత శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గోస్కుల అజయ్

**జమ్మికుంట, డిసెంబర్26,ప్రజాజ్యోతి :**

ఆఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా హుజురాబాద్ కి చెందిన గోస్కుల అజయ్ ని రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో కళాశాల అధ్యక్షునిగా , కళాశాల కార్యదర్శిగా, నగర సంయుక్త కార్యదర్శిగా, నగర ఉపాధ్యక్షుడిగా, కార్యవర్గ సభ్యుడు గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోస్కుల అజయ్ మాట్లాడుతూ తనను నమ్మి రాష్ట్ర శాఖలో స్థానం కల్పించి రెండవ సారి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించిన రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు.. అనునిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను హామీ ఇచ్చారు.




# కార్పొరేటర్ రాపర్తి విజయ కుటుంబానికి
# బిజెపి జాతీయ సీనియర్ నాయకులు మురళీధర్ రావు పరామర్శ

**కరీంనగర్,డిసెంబర్ 26, ప్రజాజ్యోతి**

బిజెపి జాతీయ సీనియర్ నాయకులు మురళీధర్ రావు గురువారం సాయంత్రం కరీంనగర్ లోని 58వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ, బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ లను పరామర్శించారు. కార్పొరేటర్ రాపర్తి విజయ భర్త వెంకటేశం 10 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో రాపర్తి విజయ నివాసానికి వెళ్లిన మురళీధర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాపర్తి కుటుంబాన్ని పరామర్శించిన వారిలోజిల్లా బిజెపి సీనియర్ నాయకులు దేవేందర్ రావు , సంతోష్ రావు ,సునీల్ రావు ,నర్సింగ్ రావు ,కిషన్ రావు, బిజెపి సీనియర్ నాయకులు కూడా ఓదెలు గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి శంకర్,బిట్టు,ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు సోమిడి వేణు,కట్ట రాజు,సంపత్ చరి,



ప్రసాద్, కసికట్టి అరుణ్ తదితరులు ఉన్నారు.

# సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసానిచ్చింది

### – పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

**కోరుట్ల డిసెంబర్ 26, ప్రజాజ్యోతి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు చర్యలు చేపట్టిందని వేములవాడఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం కోరుట్ల పట్టణంలోని జీ.ఎస్.గార్డెన్స్ లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు ప్రారంభ మాస పత్రికలను వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రెవెన్యూ డివిజన్ లో ఆర్డీవో ల ఆధ్వర్యంలో ట్రిబ్యునల్స్ ద్వారా నిరాదరణకు గురైన తల్లిదండ్రులైన వృద్ధుల కేసులను సత్వరంగా పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించాల్సిన పిల్లలు నిరాదరిస్తున్న సందర్భాల్లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో వారి సంఘ ప్రతినిధులు చేస్తున్న సేవలను ప్రభుత్వ విప్ అభినందించారు. వృద్ధులైన తల్లిదండ్రుల్లో చైతన్యం కోసం హరి ఆశోక్ కుమార్ ప్రత్యేకంగా వారి అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ పిలుపు మాస పత్రికను ప్రారంభించడము,అవగాహన సదస్సులు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు.సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఉపాధ్యక్షులు పి.హనుమంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ , పుప్పాల ప్రభాకర్,టీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి,అసోసియేట్ అధ్యక్షుడు ఎండి. మహమూద్,సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# పాల ఉత్పత్తిదారుని కూతురు వివాహానికి పుస్తె మెట్టెల పంపిణీ



**చిగురుమామిడి, డిసెంబర్ 26: (ప్రజాజ్యోతి )**

చిగురుమామిడి మండల పరిధిలోని గాగిరెడ్డిపల్లి ఆమ్లెట్ గ్రామం మౌటంపల్లికి చెందిన గుడిపల్లి రాజు కూతురు వివాహానికి కరీంనగర్ డెయిరీ వారి సుందరగిరి పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో డెయిరీ చైర్మన్ పిట్టల తిరుపతి పుస్తె మట్టెలు గురువారం పెళ్లికూతురు తండ్రికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారుల డైరెక్టర్లు గండికోట చిన్న శ్రీనివాస్, బట్టు మల్లయ్య, శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరు శ్రీనివాస్, పి. రమేష్, గందె రాజు, తాళ్లపల్లి సంపత్, కాశ బోయిన రమేష్, ఎనగందుల శారద, కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్, వెంకటేష్, గంగరాజు, రాజ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్ టూ టౌన్ సిఐ సృజన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ యువజన నాయకులు



**జమ్మికుంట, డిసెంబర్26,ప్రజాజ్యోతి :**

కరీంనగర్ టూ టౌన్ సిఐ గా నియమితులైన సృజన్ రెడ్డి ని కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుర్రం వాసు,హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చిన్నాల శ్రీకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. జమ్మికుంట పట్టణంలో విధి నిర్వహణలో ప్రజలకు లా అండ్ ఆర్డర్ లో నిస్వార్థమైన సేవలను అందించి ప్రజల మన్నలను పొందినట్లుగానే కరీంనగర్ పట్టణంలో ప్రజలకు లా అండ్ ఆర్డర్ లో సేవలందించాలని, భవిష్యత్తులో ఉన్నత హోదాల్లో విధులు నిర్వహించాలని వారు కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కరీంనగర్ రూరల్,డిసెంబర్ 26,ప్రజాజ్యోతి**




కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987వ సంవత్సరం ఎస్ ఎస్ సి బ్యాచ్ విధార్థినివిద్యార్థుల పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా చొప్పదండి తాజామాజీ ఎంపిపి చిలుక రవీందర్ మాట్లాడుతూ 37 సంవత్సరాల తర్వాత ఈ ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగావుందన్నారు,గడిచిన కాలంలో జీవిత ప్రయానంలో ఎందరో స్నేహితులను సంపాదించుకున్నాగాని మన చిన్ననాటి స్నేహన్ని గర్తుపెట్టుకొని ఆనాటి ఆటపాటలు, జరిగిన సంగతులను గుర్తు చేసుకోవడం బాగుందన్నారు,ఆనాడు మన గురువులు నేర్పన పాఠాలు మనజీవితంలో మనం ఎంతో ఎత్తుకు ఎదగడానికి దోహదపడుతున్నాయని ఇంతటి వాళ్ళము అయ్యామంటే దానికి కారణం మన గురువులేనని అన్నారు,ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల్ ఎం ఇ ఓ రవీందర్, హెడ్మాస్టర్ తిరుపతి రావు,విశ్రాంత ఉద్యోగులు ఆనందరాములు తెలుగు పండితులు,శ్రీదర్ రావు,మ్యాథ్స్ టీచర్ అహల్య,ఆర్ట్,క్రాఫ్ట్ ,వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వనాథం,సంజీవ రెడ్డి,రాజేశ్వర రావు, పూర్వవిద్యర్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి

### సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన సుజిత్ రావు



**మెట్ పల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:**

నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. రువారం మెట్ పల్లిలోని తన నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఇద్దరు లబ్దిదారులకు 1,00,000 ఒక లక్ష రూపాయల విలువ గల చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మహామ్మద్ రహీమ్, కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్, మొగిలి రాజేందర్, అల్లా బకాష్ తదితరులు ఉన్నారు.

## వివాహ శుభకార్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి (డిసెంబర్ 26)ప్రజాజ్యోతి:**

ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన గోపతి వెంకటేశ్వర్లు కుమార్తె అఖిల –రమేష్‌ల వివాహం లక్ష్మీ నృసింహ ఫంక్షన్ హాల్ లో జరుగగా వివాహ శుభకార్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు.నూతన వధూవరులను ఆశీర్వదించినారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనే సిపిఐ ధ్యేయం

**కోరుట్ల డిసెంబర్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి**







శ్రమజీవుల హక్కుల రక్షణ అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా సమసమాజ స్థాపనే ధ్యేయంగా అనునిత్యం పేదల పక్షాన పోరాడింది కమ్యూనిస్టు పార్టీయేనని సిపిఐ జిల్లా నేత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు.గురువారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం సి ప్రభాకర్ భవన్లో సిపిఐ జెండాను ఎగరవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ...భారతదేశంలో 26 డిసెంబర్ 1925 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల లోకి అడుగుపెడుతున్న శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు.జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిన పార్టీ అని అన్నారు.హైదరాబాద్ నిజాం రాజు రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నిన వాడికి భూమి కావాలని జరిగిన ఉద్యమ పోరాటాలలో 4000 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని అన్నారు.5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు సిపిఐ పార్టీ పంచిందన్నారు. ఈ పోరాటపటిమ చరిత్రలో నిలిచిందని గుర్తు చేశారు.1952లో మొదటిస్వాతంత్ర ఎన్నికలలో 61 మంది లోక్ సభ స్థానంలో పోటీపడి గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ 23 స్థానాలలో గెలుపొంది ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించిందన్నారు. పార్లమెంట్ బ్యాంక్ జాతీయ మైనవని భూసంస్కరణల కార్మికుల అనుకూలమైన చట్టాలు రూపకల్పన తదుపరి కాలంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, గృహహింస చట్టం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇంకా అనేక సంక్షేమ పథకాలు సాధించబడిందన్నారు.నాటినుండి నేటి వరకు పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారిన పేద కార్మిక రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఇలాంటి వాటిపై బలమైన ఉద్యమ పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా, సిపిఐ జిల్లా నేతలు ఎండి ముక్రం,ఉస్మాన్,ఎన్నం రాదా, రామిల్ల రాంబాబు,సాంబార్ మహేష్,కొక్కుల గంగాధర్, తిప్పర్తి రమేష్, అందే వంశీ కృష్ణ, సమీర్, గుండేటి పోశెట్టి,దాసరి మనోహర్,ఎస్ కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు, వెయ్యి గొంతులతో భారీ ప్రదర్శన





**– రేపు కోరుట్ల పట్టణంలో మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశం.**

**– హక్కుల కోసం మొదటిసారి డప్పులు కొడుతున్నం**

**– జనవరి 3 నుంచి ఫిబ్రవరి 3 వరకు కళానాయకుల కవాతు**

**– మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలి**

**– మారంపల్లి శ్రీధర్**

**కోరుట్ల డిసెంబర్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి**

ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడు తున్నారని, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన కళా నాయకుల కవాతుకు పిలుపునిచ్చారు, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ అధ్యక్షులు బహుజన ఏపూరి సోమన్న నేతృత్వంలో చేపట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగ నాయకుల కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని జిల్లా అధ్యక్షులు మారంపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు కోరుట్ల అంబేద్కర్ భవన్లో రేపు ఉదయం 11 గంటలకు కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్య కళా నాయకుల సన్నాహక సమావేశం ఉంటుంది అని తెలియజేశారు. కార్యక్రమానికి 1000 గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి రామంచ భరత్, ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి , మాదిగ కళా నాయకుల కవాతు రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ లు పాల్గొంటున్నారు కాబట్టి, కోరుట్ల నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి అన్ని మండలాల అన్ని గ్రామాల కవులు రచయితలు గాయకులు డప్పు కళాబృందాల నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఆర్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల మాదిగ సంఘాల అధ్యక్షుడు ఎర్ర శంకర్ ,కోరుట్ల పట్టణ ఇన్చార్జ్ ఎంఆర్పిఎస్ మోర్తాడ్ రాజశేఖర్,కోరుట్ల డివిజన్ ఇంచార్జ్ వినోద్ ,కోరుట్ల మండల ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ శ్రీనివాస్ ,మాదిగ సంఘాల కుల సభ్యులు చిట్యాల మహేష్, చిట్యాల కిరణ్ నితిన్ , కిరణ్ కుమార్, వంశీ, అభిషేక్ , లింగంపల్లి నరేష్,వనతడుపుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు